నేడు బూర్గుల రామకృష్ణారావు ప్రతిభా పురస్కారం ప్రదానం

తెలుగు యూనివర్సిటీ, మార్చి 12 : శ్రీకృష్ణదేవరాయ తెలుగు భాషా నిలయం ఆధ్వర్యంలో హైదరాబాద్ రాష్ట్ర ప్రథమ ముఖ్యమంత్రి, రాజనీతిజ్ఞుడు బూర్గుల రామకృష్ణ రావు జయంతిని పురస్కరించుకుని శాసనమండలి సభ్యులు ఆచార్య కోదండరామ్‌కు బూర్గుల రామకృష్ణారావు ప్రతిభా పురస్కారాన్ని గురువారం సాయంత్రం భాషా నిలయం ప్రాంగణంలో గలలాడిటోరియంలో ప్రదానం చేయనున్నట్లు గౌరవ కార్యదర్శి ఉడయవర్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు వర్సిటీ వీసీ ఆచార్య వెల్దండ నిత్యానందరావు, భాషా నిలయం అధ్యక్షులు డాక్టర్ కేవీ రమణాచారి, ఉపాధ్యక్షులు కె. చంద్రప్రకాశ్‌రావు తదితరులు పాల్గొంటారని ఆయన వెల్లడించారు.

బైక్ దొంగ అరెస్ట్

చార్మినార్, మార్చి 12: ద్విచక్ర వాహనాలను చోరీలకు పాల్పడుతున్న బాలుడిని హుస్సేని ఆలం పోలీసులు అదుపులోకి తీసుకుని జువైనల్‌హోంకు తరలించారు. ఇన్‌స్పెక్టర్ సురేందర్ వివరాల ప్రకారం.. పోలీస్‌స్టేషన్ పరిధిలో నివసించే మహమ్మద్ ఐజాజ్ విద్యుత్ శాఖలో విధులు నిర్వహిస్తుంటాడు. రంజాన్ మాసం సందర్భంగా ఈ నెల 5న మక్కా మసీదులో ప్రత్యేక ప్రార్థనలు అనంతరం ఇంటి ముందు బైక్ పార్క్‌చేసి పడుకున్నాడు. ఉదయం చూడగా బైక్ కనిపించ లేదు. దీంతో పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కాగా.. మంగళవారం రాత్రి బాలుడు బైక్‌పై వెళ్తుండగా పోలీసులు పట్టుకున్నారు. విచారణలో మరో వ్యక్తితో కలిసి బైక్ దొంగతనం చేసినట్టు ఒప్పుకున్నాడు. అలాగే.. పోలీస్ స్టేషన్‌ల పరిధిలో మరో నాలుగు ద్విచక్ర వాహనాలను చోరీ చేసినట్లు వెల్లడించాడు. నిందితుడి వద్ద నుండి బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు.

పార్కుల అభివృద్ధికి కృషి

మెహిదీపట్నం మార్చి 12 : మల్లేపల్లి డివిజన్‌లో క్రీడా మైదానాలు, పార్కుల అభివృద్ధికి అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. వేసవి కాలంలో ప్రజలు సేద తీరడానికి పార్కులను ఆహ్లాద కేంద్రాలుగా తీర్చిదిద్దుతున్నారు. ఇందులో భాగంగా బుధవారం జీహెచ్ఎంసీ సర్కిల్ 12 డిప్యూటీ ఈఈ శ్రీనివాస్, ఎంఐఎం కార్పొరేటర్ ప్రతినిధి జాఫర్ ఖాన్‌తో కలిసి భారతగ్రౌండ్,పార్కులో పర్యటించారు .



నగరంలోని నందినగర్‌లో బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌ను బుధవారం కలిసి ఏప్రిల్ 12న జరిగే తమ కుమారుడు నరేన్‌సాయిరెడ్డి వివాహానికి హాజరు కావాలని కోరుతూ బాగ్‌అంబర్‌పేట డివిజన్ కార్పొరేటర్ బి.పద్మావెంకట్‌రెడ్డి దంపతులు పెళ్లి పత్రికను అందజేశారు. చిత్రంలో అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ కూడా ఉన్నారు.
– అంబర్‌పేట, మార్చి 12



నందినగర్‌లో బుధవారం మాజీ సీఎం కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన బీఆర్ఎస్ నాయకుడు ఎడ్ల సుధాకర్‌రెడ్డి, తదితరులు

న్యూయార్క్ టీటీపీ రీజనల్ వైస్ ప్రెసిడెంట్‌గా జయప్రకాశ్

సుల్తాన్ బజార్, మార్చి 11 : తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్(టీటీపీ) వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ పైళ్ల మల్లారెడ్డి సారథ్యంలో 2025-2026 కాలానికి న్యూయార్క్ ప్రాంతీయ ఉపాధ్యక్షుడిగా నగరానికి చెందిన ప్రఖ్యాత మారథాన్ రన్నర్ జయప్రకాశ్ ఎంజపురిని నియమించినట్లు అసోసియేషన్ అధ్యక్షుడు మల్లి పెద్ది నవీన్‌రెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..జయప్రకాశ్ అంతర్జాతీయ స్థాయిలో ప్రఖ్యాతి గాంచిన మరాథాన్ రన్నర్‌గా, గత 16 సంవత్సరాలుగా వివిధ సేవా సంస్థల్లో తనవంతుగా సేవలందిస్తున్నారని అన్నారు. గతంలో ఆర్‌వీఐగా సేవలందించిన సత్యా ఎన్ రెడ్డి గగ్గినపల్లికి టీటీపీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తుందని అన్నారు. అలాగే..టీటీపీ కోశాధికారిగా సహోదర పెద్దిరెడ్డి, మ్యాట్రిమోనియల్ డెరైక్టర్‌గా ఉషా రెడ్డి మన్నెం, బోర్డు ఆఫ్ డెరైక్టర్‌గా రంజిత్ క్యాతం, లిట్రరీ అండ్ సావనీర్ డెరైక్టర్‌గా శ్రీనివాస్ గూడూరులు నియమితులయ్యారని ఆయన తెలిపారు. వీరంతా టీటీపీ కోర్ టీం లోని మల్లిక్ రెడ్డి, రామకుమారి వనామ, సత్యా ఎన్ రెడ్డి గగ్గినపల్లి, సునీల్ రెడ్డి గడ్డం, వాణి సింగిరికొండ, హరి చరణ్ బొబ్బిలి, సౌమ్య శ్రీ చిత్తారి, విజయేందర్ బాస, భరత్ ఉమ్మనగారి, మౌనిక బోదిగం సభ్యులతో కలిసి టీటీపీ అభివృద్ధికి కృషి చేస్తారని ఆయన తెలిపారు.

జయప్రకాశ్‌ను అభినందిస్తున్న టీటీపీ అధ్యక్షుడు మలిపెద్ది నవీన్ రెడ్డి

ఆయుధం కలిగిన యువకుడు అరెస్ట్

చార్మినార్, మార్చి 12 : అక్రమంగా ఆయుధం కలిగి ఉన్న ఓ యువకుడిని చార్మినార్ పోలీసులు అరెస్ట్ చేశారు. దక్షిణ మండల డీసీపీ స్నేహ మిశ్ర తెలిపిన వివరాల ప్రకారం.. పోలీస్ స్టేషన్ పరిధిలోని రికాబ్ గంజ్ ప్రాంతంలో శ్రీ రాజ్యలక్ష్మి వస్త్ర వ్యాపారం నిర్వహిస్తున్న టెక్స్‌టైల్స్ డైరెక్టర్ జైరాం దేవాసి వద్ద రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన రామ్ స్వరూప్ (22) కొంతకాలంగా క్యాషియర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. వ్యాపార లావాదేవీల్లో రామ్ స్వరూప్ సుమారు రూ.70 లక్షల వరకు అవకతవకలకు పాల్పడినట్లు జైరాం పోలీసులకు ఫిర్యాదు చేశారు. విచారణలో భాగంగా పోలీసులు రామ్ స్వరూప్‌ను అదుపులోకి తీసుకున్నారు. రూ.70లక్షలలో రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన మోహన్ రామ్ వద్ద రూ. 40వేలకు పిస్టల్‌ను కొనుగోలు చేసినట్లు తెలిపాడు. ఈ మేరకు నిందితుడిని అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించారు.

గోల్కొండ మహిళా డిగ్రీ కళాశాలలో ఉచిత వైద్య శిబిరం

మెహిదీపట్నం మార్చి 12 : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గోల్కొండ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే సందర్భంగా ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. దీనిని ప్రారంభించిన తర్వాత.. కళాశాల ప్రధాన చార్యులు శ్రీ లక్ష్మి మాట్లాడుతూ.. ఒక మహిళ ఆరోగ్యంగా ఉంటే తన కుటుంబంతో సహా సమాజం కూడా ఆరోగ్యవంతంగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో డా.రుబీనా వైద్య పరీక్షలు నిర్వహిస్తూ తగిన సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. హుమేర సయీద్, ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ సుచేత, టీచింగ్ , నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

జియాగూడలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

జియాగూడ, మార్చి 12: జియాగూడ డివిజన్ పరిధిలోని ఇమాంపురా నవ భారత్ సంఘం కమ్యూనిటీ హాల్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా అఖిల భారత ప్రజాతంత్ర మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జ్యోతి, నవభారత సంఘం అధ్యక్షుడు మధిర సత్యనారాయణ లు హాజరై.. మహిళలు, మహిళా వికలాంగులతో కేక్ కట్‌చేశారు. ఈ సందర్భంగా నవభారత సంఘం అధ్యక్షుడు మధిర సత్యనారాయణతో కలిసి సంఘం మహిళలు జ్యోతిని సత్కరించారు. కార్యక్రమంలో అఖిల భారత నగర సెక్రటరీ శశికల, వికలాంగుల హక్కుల వేదిక కార్యదర్శి అడవయ్య, వెంకటేశ్ , పునీత , భారతి , సునీత, శోభ, సంధ్య, తదిత రమహిళలు పాల్గొన్నారు.

బాలింతలకు బ్రెడ్‌లు అందజేత

చార్మినార్, మార్చి 12: మహిళలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబం సంతోషంగా ఉంటుందని అక్షిత ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు సన్నీ రాపాక తెలిపారు. బుధవారం అక్షిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేట్లబుర్జు ఆధునిక ప్రభుత్వ ప్రసూతి వైద్యశాలలో 100 మంది బాలింతలకు బ్రెడ్‌లను అందజేశారు. ఈ కార్య క్రమంలో ఆసుపత్రి హెల్త్ సూపర్‌వైజర్ వినోద భాయ్, సునీల్ కుమార్, రాజేశ్, వాసవి లత, అనుషా, తదితరులు పాల్గొన్నారు.

చారిత్రక చిత్ర వైభవ పుస్తకావిష్కరణ..

చారిత్రక చిత్ర వైభవం పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సినీనటి ప్రభ

రవీంద్రభారతి, మార్చి12: యువకళావాహిని ఆధ్వర్యంలో బుధవారం రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో శ్రీవైట్ల కిశోర్‌కుమార్ (ఆచంట) రచించిన చారిత్రక చిత్ర వైభవం అంకితోత్సవ సభను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వక్తగా ప్రముఖ సినీనటి ప్రభ విచ్చేసి జ్యోతి ప్రజ్వలనం చేసి చారిత్రక చిత్రవైభవం పుస్తకావిష్కరణ చేశారు. అక్కినేని నాగేశ్వరావు నాటక కళాపరిషత్ అధ్యక్షుడు సారిపల్లి కొండలరావు సభా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రంలో ఆమె మాట్లాడుతూ.. అలనాటి సినీనటులు ఎన్‌టీ రామారావు, అక్కినేని నాగేశ్వరరావులు గొప్ప చారిత్రాత్మక చిత్రాలు నిర్మించారని పేర్కొన్నారు. ఆ చిత్రాలు ఇప్పటికి మరిపోలేనివని,అలనాటి నటులను ఈ తరం సినీనటులు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సినీ దర్శకులు రేలంగి నరసింహారావు, సినీ రచయిత బుర్రా సాయిమాధవ్, సుబ్బరా యశర్మ, ఎస్‌వీ రామారావు, యువకళావాహిని అధ్యక్షుడు లంక లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ తైక్వాండో శిక్షకురాలు కవితకు గౌరవ డాక్టరేట్

కవితకు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేస్తున్న గ్లోబల్ హ్యూమన్ పీస్ వర్సిటీ ప్రతినిధులు

గోల్నాక, మార్చి 12: అంబర్‌పేట శ్రీనివాసపురం కవితా తైక్వాండో అకాడమీ శిక్షకురాలు బి.కవిత మార్షల్ ఆర్ట్స్‌లో అంతర్జాతీయ గౌరవ డాక్టరేట్ కైవసం చేసుకుంది. ఈ మేరకు మంగళవారం రాత్రి తమిళనాడు ఊటీలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రము ఖ గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ చైర్మన్ మాన్యువల్‌తో పాటు యూనివర్సిటీ ప్రతినిధులు గౌరవ డాక్టరేట్ పట్టాను కవిత కు ప్రదానం చేశారు. గత 25 ఏండ్లుగా అంబర్‌పేటలో తైక్వాండో అకాడమీ నిర్వహిస్తున్న కవిత.. దాదాపు 15 వేలకు పైగా విద్యార్థులకు తైక్వాండోలో శిక్షణ ఇవ్వగా వారు జాతీ య, అంతర్జాతీయ పోటీల్లో సత్తాచాటుతున్నారు. అదే కాకుండా మార్షల్ ఆర్ట్స్‌లో 8 గిన్నిస్ వరల్డ్ రికార్డులు, 20 హైరేజ్ ఆఫ్‌బుక్ రికార్డ్స్ సాధించిన కవిత ప్రస్తుతం భారత బ్లాక్ బెల్ట్ 6వ లేడీ డాన్‌గా కొనసాగుతుండ టం విశేషం. అంతర్జాతీయ శిక్షకురాలిగా ప్రత్యేక గుర్తింపు పొందింది. తైక్వాండో క్రీడలో ఆమె సాధించిన విజయాలను గుర్తించిన అమెరికాకు చెందిన ప్రముఖ గ్లోబల్ హ్యూ మన్ పీస్ యూనివర్సిటీ కవితకు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది.

PUBLIC NOTICE

It is to inform and cautioned to the general public that my client Dhanaram Shamala, W/o. Shivaiah has filed suit for injunction vide O.S.No. 164/ 2019 before The Hon'ble VII Junior Civil Judge Court City Civil Court Hyderabad At: Hyderabad and Suit For Declaration And Perpetual Injunction And Declaration Of Document No: 801/2019 As Null And Void, Vide O.S.No: 288 of 2022, Before The Hon'ble VII Senior Civil Judge Court City Civil Court Hyderabad At: Hyderabad, against the 1) Chandrakala@Devarai Shyamala, W/o. Late Baburao, 2) Devarai Shailender, S/o. Late Baburao, 3) Devarai Anitha, D/o. Late Baburao, 4) Devarai Vijay Sai, S/o. Late Baburao who tried to disturb peaceful possession of my client and created a fabricated Release Deed Document No. 801/2019, Dated 18-02-2019, Registered before S.R.O. Chikkadpally regarding the house property "All that the House bearing Number 2-3-512/4/9/A, Bapu Nagar, Amberpet, Hyderabad, Telangana bounded by: North: House of Shiva Singh, South: House of D.Babu Rao, East: Neighbor House, West: 15 Feet Road (Here in after referred as suit schedule property)" and both the matters are pending for adjudication by applying the law of lis pendens and now the said 1) Chandrakala@Devarai Shyamala, W/o. Late Baburao, 2) Devarai Shailender, S/o. Late Baburao, 3) Devarai Anitha, D/o. Late Baburao, 4) Devarai Vijay Sai, S/o. Late Baburao claiming themselves as original owner to the above said suit schedule property and trying to alienate to the third parties without having any right and interest hence It is hereby cautioned and warned to the general public not to deal any kind of the transaction regarding the said suit schedule property till the disposal of the main suit if doing so it will be their own risk and cost and will be prosecuted by law and all the transaction will become null and void. If any person or persons needed further clarification please contact undersigned to the below mentioned address and Contact Number.

M/s. Aditya Law Firm
LAXMIKANTHAM T VUKKALKAR,
PAWAN T VUKKALKAR,
MANOJ T VUKKALKAR,
VINAY T VUKKALKAR,
Advocates 9704829022.

PUBLIC NOTICE

The General Public arc hereby informed that my clients **(1) Smt. S.MEGHANA,** Wife of Singitam Manik Prabhu, aged about 68 years, Occupation: Household, Resident of Flat No. 302, Sai Durga Satyawati Residency, Maruti Nagar, Road No. 2, Kothapet, Hyderabad-500 060, Rangareddy District, **(2) SAI KRISHNA,** Son of Singitam Manik Prabhu, Aged about 31 years, Occupation: Private Employee, Resident of Flat No. 302, Sai Durga Satyawati Residency, Maruti Nagar, Road No. 2, Kothapet, Hyderabad-500 060, Rangareddy District, **(3) SINGITAM SRIKANTH,** Son of Late Singitam Kihan Rao, Aged about 73 years, Occupation: Business, Resident of Flat No. 302, Kalyani Apartment, Nimbolladda, Kachiguda, Hyderabad and **(4) SINGITAM NANDA KUMAR,** Son of Late Singitam Kishan Rao, Aged about 62 years, Occupation: Business, Resident of H.No. 11-5-274/2, Venkateshwara Colony, Road No. 3, Rangareddy have agreed to sell all that part and parcel of house property bearing Municipal Nos. 15-2-540, 15-2-541 and 15-2-542 admeasuring an area of 293.46 Sq.yards consisting of Ground and First Floors, situated at Gowliguda Chaman, Hyderabad and bounded on the North by Road, on the South by Neighbours house, on the East by Neighbours house and on the West by Neighbours house to **(1) M.RAGHUNANDAN YADAV,** Son of Late Tuljaram Yadav, Aged about 65 years, Occupation: Business, **(2) M.JUGAL KISHORE YADAV,** Son of M.Raghunandan Yadav, Aged about 33 years, Occupation: Business and **(3) Smt. PRIYANKA YADAV,** Wife of Jugal Kishore Yadav, Aged about 30 years, Occupation: Housewife, all resident of H.No. 15-5-192, Osmanshahi, Hyderabad, Telangana and received substantial amount as advance and earnest sale consideration and now my clients are intending to complete the sale transaction by executing a registered sale deed in favour of the above said purchasers.

It is therefore, the General Public are hereby informed that if any person or persons have any manner of any right, title, interest, possession, ownership etc., in and over any part of the above said property or any type of claim or objection for the completion of the above said sale transaction, then he/she/they must put his/her/their claims/objections with the undersigned in writing supported by documentary evidence within Seven (7) days of publication of this public notice, failing which it shall be presumed that the above said property is free from all types of encumbrances/charges/claims etc., and no person(s) has any claim, interest etc., in and over any part of the above said property and the sale transaction shall be completed and the rights of any person if any, therein shall be deemed to have been waived by him/her/them and any objection or claim made thereafter by any person(s) shall be treated as null and void and not binding upon my clients.

Sd/- MANIKLAL YADAV,
B.Sc., LLB., Advocate
205/A, Second Floor, Mayur Kushal Complex, Gunfoundry, Abids, Hyderabad-500 001, T.S.,
Cell No. 9346439576,
Email: maniklalyadav@ymail.com
Place: Hyderabad, Date: 23-02-2025

ఇఫ్తార్ విందులు..

మదీనానగర్‌లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో నాంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మహమ్మద్ మాజిద్ హుస్సేన్, తదితరులు –మెహిదీపట్నం మార్చి 12

గోల్కొండ మోతీదర్వాజలోని జీఎంకే ఫంక్షన్‌హాల్‌లో హెచ్ఎస్ బిల్డర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొయినుద్దీన్, కార్పొరేటర్ నసిరుద్దీన్ , తదితరులు – మెహిదీపట్నం మార్చి 12

బస్తీల అభివృద్ధికి కృషి : కార్పొరేటర్

సమస్యలను తెలుసుకుంటున్న కార్పొరేటర్ ఉమ, అధికారులు

కాచిగూడ, మార్చి 12: కాచిగూడ డివిజన్‌లోని అన్ని బస్తీలను అభివృద్ధి చేస్తున్నట్లు కార్పొరేటర్ ఉమా రమేశ్‌యాదవ్ అన్నారు. డివిజన్‌లోని చెప్పల్ బజార్, మోతీమార్కెట్, తదితర ప్రాంతాల్లో పాదయాత్ర నిర్వహించి రోడ్డుపై ఉన్న మట్టి కుప్పలను జీహెచ్ఎంసీ సిబ్బందితో శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. డివిజన్‌ను అభివృద్ధి చేస్తూ, మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రమేశ్‌యాదవ్, రూపేశ్, భీమ్ రాజ్, సంతోశ్, రూపేశ్, రూప కిరణ్, రవి యాదవ్, సూరి, తదితరులు పాల్గొన్నారు

బాలికపై దాడి.. యువకుడు అరెస్ట్

కాచిగూడ, మార్చి 12: పెళ్లికి నిరాకరించిందనే కోపంతో బాలికపై దాడికి పాల్పడిన యువకుడిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. కాచిగూడ ఎస్సై రవికుమార్ వివరాల ప్రకారం.. గౌలిగూడ ప్రాంతానికి చెందిన శ్రీనివాస్ కుమారుడు బి.సంతోశ్(27) అదే ప్రాంతానికి చెందిన బాలిక(17)ను కొన్ని రోజులుగా పెండ్లి చేసుకోవాలని వెంటపడుతున్నాడు. దీనికి ఆ బాలిక నిరాకరించడంతో బద్రుక కళాశాల సమీపంలో ఆమెపై దాడి చేసి, ఆమె సెల్‌ఫోను పగలగొట్టాడు. దీంతో బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు దర్యాప్తు చేపట్టి నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

తల్లిదండ్రులు మందలించారని కొడుకు అదృశ్యం

సూర్యచంద్ర(ఫైల్)

కాచిగూడ, మార్చి 12: జీతం ఇవ్వడంలేదని తల్లిదండ్రులు మందలించినందుకు కొడుకు అదృశ్యమయ్యాడు. ఈ సంఘటన కాచిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ రవికుమార్ వివరాల ప్రకారం.. నెహ్రూ నగర్ ప్రాంతానికి చెందిన రాజు కుమారుడు కె. సూర్యచం ద్ర (25) హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులో పని చేస్తున్నాడు. రెండు నెలలుగా జీతం ఇ వ్వడం లేదని తల్లిదండ్రులు మందలించినందుకు మనస్తాపంతో సూర్యచంద్ర ఈనెల 8న ఇంటి నుంచి వెళ్లి ఇప్పటి వ రకు తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు పలు ప్రాంతాల్లో గాలించినా, స్నేహితు లు, బంధువులవద్ద ఆరా తీసినా ఫలితం లేకపోవడంతో బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రైలునుంచి జారిపడి వ్యక్తి మృతి

కాచిగూడ,మార్చి 12: ఎంఎంటీఎస్ రైలు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు కిందపడి వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటన కాచిగూడ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. హెడ్ కానిస్టేబుల్ లక్ష్మణాచారి వివరాల ప్రకారం.. గుర్తుతెలియని వ్యక్తి (50) ఉప్పుగూడ రైల్వే స్టేషన్ లో ఎంఎంటీఎస్ రైలు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు జారిపడి మృతి చెందాడు. మృతిని వంటిపై నలుపు రంగు చొక్కా, యాష్‌రంగు ప్యాంటు ధరిం చి, ఎత్తు 5.5 ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

ఈఎన్‌టీ దవాఖానలో సమస్యలను పరిష్కరించాలి

టీఎన్జీవో దవాఖాన యూనిట్ అధ్యక్షుడు రాజు

ఈఎన్‌టీ దవాఖానలో నెలకొన్న సమస్యలపై టీఎన్జీవో కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ ముజీబ్ హుస్సేన్‌కు వినతిపత్రం అందజేస్తున్న రాజు, భాస్కర్, రవి

సుల్తాన్ బజార్,మార్చి 12 : ఈఎన్‌టీ ప్రభుత్వ దవాఖానలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని టీఎన్జీవో దవాఖాన యూనిట్ అధ్యక్షుడు తూముకుంట రాజు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు బుధవారం నాంపల్లిలోని టీఎన్జీవో భవన్‌లో టీఎన్జీవో కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ఎం ముజీబ్ హుస్సేనీని కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం యూనిట్ కార్యదర్శి భాస్కర్, కోశాధికారి రవిలతో కలిసి ఆయన మాట్లాడుతూ.. ఈఎన్‌టీ దవాఖానలో ఫార్మసిస్ట్, రేడియో గ్రాఫర్‌ల ఉద్యోగుల కొరత తీవ్రంగా ఉందన్నారు. ఈ కొరత కారణంగా నిత్యం దవాఖానకు ఔట్ పేషెంట్లుగా వచ్చే 1500 నుంచి 2000 మంది రోగులకు మందులు సరఫరా చేయడానికి ఇబ్బంది అవుతుందని అన్నారు. మెడికల్ స్టోర్స్,సబ్ స్టోర్స్ మూసుకోవడానికి సిబ్బంది లేని కారణంగా మెడిసిన్స్ ఆపరేషన్ థియేటర్‌కు, వార్డుల్లో ఇన్ పేషెంట్ రోగులకు మందులు ఇవ్వడానికి తీవ్ర ఇబ్బంది కలుగుతుందని వాపోయారు. దవాఖానలో కాక్లియర్ ఇంప్లాంటేషన్‌కు మోడల్ దవాఖాన కావడం వల్ల వారానికి మూడు లేదా నాలుగు కాక్లియర్ ఇంప్లాంటేషన్ సర్జరీలు జరుగుతాయని అన్నారు. వాటికి ఉపయోగించే మిషన్ ఐదు నుంచి ఆరు లక్షల వరకు ఉంటుందని, వాటిని చూసుకోవడానికి కూడా సిబ్బంది లేక పోవడం తో తీవ్ర జాప్యం జరుగుతుందన్నారు. దవాఖానలో సిటీ స్కాన్, ఎక్స్‌రే తీయడానికి సిబ్బంది కొరత ఉండటం వల్ల రోగుల కష్టాలు చెప్పలేనివిగా ఉన్నాయన్నారు. దవాఖానలో పై సిబ్బందిని త్వరగా డిప్యూటేషన్ గానీ లేక నూతనంగా నియమించాలని ఆయన కోరారు. సంబంధిత అధికారుల చుట్టూ తిరిగినా పట్టించుకోకపోవడంతో చివరకు టీఎన్జీవోస్ కేంద్ర నాయకులను కలిసి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ విషయమై టీఎన్జీవో కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ఎం ముజీబ్ హుస్సేనీ సానుకూలంగా స్పందిస్తూ అతి త్వర లో ఈఎన్‌టీ దవాఖానలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఈఎన్‌టీ యూనిట్ సభ్యులు ఆఫీస్ సూపరింటెండెంట్ సునీల్, హెల్త్ ఇన్‌స్పెక్టర్ సురేందర్ రెడ్డి, క్లాస్ ఫోర్ ఎంప్లాయ్ యూనియన్ నాయకులు అర్షద్, కాంట్రాక్ట్ సూపర్ వైజర్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

నత్తనడకన నిర్మాణ పనులు

నిలిచిన వాహనాల రాకపోకలు .. ఇబ్బందులు పడుతున్న ప్రజలు

గోషామహల్ ప్రధాన రహదారిలో కొనసాగుతున్న నాలా మరమ్మత్తు పనులు

అబిడ్స్, మార్చి 12 : గోషామహల్ ప్రధాన రహదారిలోని రెండు చోట్ల మరమ్మత్తు పనులు నత్తనడకన జరుగుతుండడంతో వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. ప్రధాన రహదారిపై మరమత్తు పనుల కారణంగా కేవలం ద్విచక్ర వాహనాల రాకపోకలకు మాత్రమే అనుమతిస్తుండడంతో మిగతా వాహనదారులు చిన్నచిన్న వీధుల గుండా వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో చుట్టుపక్కల ప్రాంతాల్లో నిత్యం ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుంది. గోషామహల్ చాక్ నా వాడి నాలా పైకప్పు కూలిపోవడంతో ప్రధాన రహదారిపై మరమ్మత్తు పనులు చేపడుతున్నారు. దీంతో అధికారులు పెద్ద వాహనాల రాకపోకలను పూర్తిగా నిలిపివేసి ద్విచక్ర వాహనాలు మాత్రమే వెళ్ళేందుకు అనుమతించారు. ఇదిలా ఉండగా గోషామహల్ అలస్కా హోటల్ నుంచి బేగంబజార్‌కు వెళ్లే ప్రధాన రహదారిలో మురుగునీటి పైప్‌లైన్ నిర్మాణం కోసం తవ్వకాలు చేపట్టి పనులు చేపడుతున్నారు. ప్రధాన రహదారిపై పనులు జరుగుతుండడంతో అక్కడ కూడా కేవలం ద్విచక్ర వాహనాల రాకపోకలకు మాత్రమే అనుమతిస్తున్నారు. దీంతో ఆ ప్రాంతంలో కూడా ప్రతినిత్యం ట్రాఫిక్ స్తంభించిపోయి వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రధాన రహదారిలోని రెండు చోట్ల పనులు చేపడుతుండడంతో వాహనాల రాకపోకలను నిలిపివేయడం వల్ల పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలు పెరిగాయి. ప్రధాన రహదారిపై జరుగుతున్న పనులను త్వరితగతిన పూర్తిచేసే విషయంలో అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

ముందుకుసాగని నాలా పైకప్పు నిర్మాణ పనులు..

గోషామహల్ ప్రధాన రహదారి నాలా పైకప్పు నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయి. ఈ ప్రాంతంలో నాలా పైకప్పు కూలి దాదాపు నెల రోజులు కావస్తున్నా అధికారులు మాత్రం పనుల వేగం పెంచే విషయంలో తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారని స్థానిక ప్రజలు, వ్యాపారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పాత ముంబై రహదారి కావడంతో ఈ రహదారి మీదుగా ప్రతి నిత్యం వందలాది వాహనాల రాకపోకలు సాగుతుంటాయి. అయితే నాలా పైకప్పు నిర్మాణ పనులు జరుగుతున్నాయని అధికారులు ఈ రహదారి మీదుగా వాహనాల రాకపోకలను పూర్తిగా నిలిపి వేశారు. దీంతో ఆ ప్రాంతంలోని వ్యాపారులకు ఎలాంటి వ్యాపారులు జరగక తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. అయితే ట్రాఫిక్ ఏసీపీ ధనలక్ష్మి రెండు రోజుల క్రితం ఆ ప్రాంతాన్ని సందర్శించి ద్విచక్ర వాహ